
# సుండుపల్లె మండలానికి నీటిని ఇవ్వండి

## రాయచోటి రెవెన్యూ డివిజనల్ అధికారిని కోరిన జనసేన పార్టీ నేతలు



రాయచోటి,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
ఝరికోన ప్రాజెక్టు తూము ద్వారా సుండుపల్లె మండలానికి తాగునీరు, సాగునీరు అందివ్వాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ నాయకులు రామా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి ఇటీవల రాయచోటి ఆర్డీవో గా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఏ.శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి రెవెన్యూ డివిజన్ పరిధిలో గత ప్రభుత్వం హయాంలో చాలా ప్రాంతాలలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలు,సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ భూములు భూ బకాసురుల చేతిలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి ఆ భూములను బాధిత హక్కుదారులకు స్వాధీనం చేయాలని కోరారు. అలాగే రెవెన్యూ శాఖలో ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించి భూ భాదితులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఝరికొన ప్రోజెక్టు నుండి తూముల ద్వారా టి.సుండుపల్లి మండల ప్రజలకు కరువు కాలంలో త్రాగు, సాగునీటి అందించటానికి అవసరమైన శాశ్విత(జిఓ) విడుదల చేయడానికి చొరవ చూపి, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న మారుమూల గ్రామాలకు సాగునీరు అందించేందుకు ఝరికోన ప్రాజెక్టుకు కుడి, ఎడమ ఇరు వైపులా కాలువలు ఏర్పాటుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువనేత సామిశేని వెంకటరమణ గౌడ్, చిరంజీవి యువత రాయచోటి అధ్యక్షులు చిన్నారి జయరామ్, జనసేన పార్టీ కార్యకర్తలు బుల్లెట్ విజయ్, ప్రదీప్, రెడ్డిప్రసాద్ నాయుడు, వెంకటేష్, నాగేంద్ర, గోపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 30న సిపిఎం కడప నగర 6వ మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఎం పార్టీ కడప




కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
సిపిఎం పార్టీ కడప నగరం మహాసభలు నవంబర్ 30వ తేదీన కడప నగరంలోని రామకృష్ణ నగర్ లో జరపాలని పార్టీ నిర్ణయించిందని పార్టీ నగర కార్యదర్శి రామమోహన్, నగర కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి తెలియజేశారు. శనివారం నాడు కడప నగరంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిపిఎం పార్టీ కడప నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద, ప్రజలపై మోపిన భారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలను నిర్వహించిందని వారన్నారు. చెత్త పన్ను విద్యుత్ ఛార్జీలు, పేదల కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద అనేక పోరాటాలు ఈ కాలంలో చేశామని వారన్నారు. కడప నగరంలో గత ప్రభుత్వ హయాంలో నగర సమగ్ర అభివృద్ధి కోసం 2400 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని గొప్పలు చెబుతున్నా మురికివాడల్లో నివాస ప్రాంతాలు అభివృద్ధి చెందలేదన్నారు. కడప నగరంలో ప్రధాన సర్కిల్స్ అయిన కోటిరెడ్డి సర్కిల్, 7 రోడ్ల సర్కిల్ అభివృద్ధి చేశారు తప్ప నగరంలో విలీనమైన పంచాయతీలలో ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు. బుగ్గవంక సుందరీకరణ కోసం వంకకు ఇరువైపులా రహదారులు పనులు, రక్షణ గోడ ఆగిపోయాయన్నారు. కడప నగరంలో 130 పేదల నివసించే కాలనీలు ఉన్నాయని, ఈ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని వారన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా నిలిచిపోయిందని, వర్షం వస్తే కడప నగరంలోని ప్రధాన రోడ్లన్నీ చెరువులు తలపిస్తున్నాయని వారన్నారు. నగరంలో 60 కోట్ల రూపాయలతో మూడు ప్రాంతాల్లో వరద కాలువలు తీసి బుగ్గ వంకలో కలిపేందుకు ప్లాన్ చేశారని, ఆరు నెలల నుండి ఆ పనులు కొనసాగుతూనే ఉన్నాయని, అది నేటికీ పూర్తి కాలేదని వారన్నారు. కడప నగరంలో విలీనమైన పంచాయతీలలో మౌలిక వసతులు కల్పించడంలో నగర కార్పొరేషన్ పాలక యంత్రాంగం విఫలం చెందిందని తెలిపారు. నగర కార్పొరేషన్ నీటి పన్ను, ఆస్తి పన్ను లాంటి అన్ని రకాల పన్నులు ప్రజల పైన భారాలు వేస్తున్నదని, కార్పొరేషన్ వ్యాపార సంస్థగా మారింది తప్ప నగరంలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలం చెందిందని తెలిపారు. రానున్న కాలంలో కడప నగర సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలను రూపొందించేందుకు సిపిఎం కడప నగర ఆరో మహాసభలు ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు నగరం ప్రజానీకం సహకారాలు అందించాలని తెలిపారు.

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిఏ రాఘవరెడ్డి అరెస్టుకు పోలీసులు ప్రయత్నం




పులివెందుల,నవంబర్ 9.అక్షర టైమ్స్:–
పులివెందులలో యం.పి.అవినాష్ రెడ్డి పి.ఏ.రాఘవరెడ్డి అరెస్టు కి ప్రయత్నం. రాత్రంతా ఇంటి వద్ద పోలీసులు పడిగాపులు– విషయం తెలుసుకొని ఇంటికి రాని రాఘవరెడ్డి కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి అరెస్టు చేయడానికి శుక్రవారం రాత్రంతా ఆయన ఇంటి వద్ద పోలీసులు పడికాపులు కాశారు. విషయం తెలుసుకున్న రాఘవ రెడ్డి ఇంటికి రాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు సమాచారం. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వైయస్ అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు వర రవీంద్రారెడ్డిని ఇదివరకే పోలీసుల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రతో రాఘవ చాటింగ్ చేసినట్టు సమాచారంతో పోలీసులు అరెస్ట్ చేయడానికి వచ్చినట్టు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం రాఘవ ఇంటి దగ్గరకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. రాఘవ రెడ్డిని అరెస్ట్ చేస్తున్నట్టు తండ్రికి సమాచారం ఇచ్చినట్టు తెలుస్తుంది. వైసీపీ లీగల్ అడ్వైజర్ ఓబుల్ రెడ్డి రాఘవ వస్తానే సమాచారమిస్తామని పోలీసులకు తెలపడంతో వారు వెళ్ళిపోయారు.

# బ్రహ్మంగారిమఠం గురుకుల పాఠశాల పై ఎందుకు నిర్లక్ష్యం.?

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్





మైదుకూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
బ్రహ్మంగారిమఠం తోటపల్లి గ్రామం సమీపంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో పర్యటించిన అనంతరం జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్,జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి అజయ్ లు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లి గ్రామం సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలురు ను దాదాపు 21 కోట్ల పైనే బడ్జెట్ తో పాఠశాలలో నిర్మించడం జరిగింది. డిసెంబర్ 26,2023 తేదీన గత ప్రభుత్వంలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాఠశాలను ప్రారంభించడం జరిగింది. ఆ పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించినప్పటికీ, ఇంతవరకు అడ్మిషన్లు, టీచర్ల నియమించకపోవడం చాలా దారుణం, గురుకుల పాఠశాల పట్ల ఉన్నత అధికారులు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎస్.ఎఫ్.ఐ గా ఖండిస్తున్నాం. పాఠశాలలో విద్యార్థులు లేక చెట్లతో, దుమ్ము,దులితో నిండిపోయి ఉంది. కాబట్టి పాఠశాల పై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉన్నత విద్య ఉచిత విద్య అందిస్తామని హామీలు ఇచ్చారు. కాబట్టి బ్రహ్మంగారిమఠంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడం ఈ ప్రభుత్వం బాధ్యత కావున, ఈ ప్రాంతం ఎమ్మెల్యే గ చొరవ చూపించి, గురుకుల పాఠశాలను అభివృద్ధి పరిచే విధంగా అధికార పూర్వకంగా అవసరమయ్యే చర్యలను తీసుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) గా డిమాండ్ చేస్తున్నాం, లేనిపక్షంలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు చేయడానికి సంసిద్ధంగా ఉంటామని తెలియజేస్తున్నాం, ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
వై.యస్.ఆర్.కడప జిల్లా/అన్నమయ్య జిల్లా

## విజయవాడ ఎం.బి భవన్ లో జరిగే సదస్సును జయప్రదం చేయండి

## మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మనోహర్



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిల్లాలోనూ మున్సిపల్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 11 తేదీన ఉదయం 10:00 గంటలకు ఎంబి భవన్ విజయవాడలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మనోహర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విజయభాస్కర్ జిల్లా కోశాధికారి ఎస్ గోపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ లు కుమార్ ఒక సంయుక్త తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవ అమోఘమని అలాంటి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంపు విషయంలో పెంచక పోవడం మంచిది కాదని తెలిపారు. కార్మికులను రెండు రకాలుగా విభవించడం దారుణమని తెలిపారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న అన్ని రకాల కార్మికులకు వాటరు, శానిటేషన్, ఇంజనీరింగ్ స్కిల్ సెమిస్కిల్డ్, డ్రైవర్స్ తదితర కార్మికులకు మినిమం 26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్, ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన రేపు జరగబోయే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ రాష్ట్ర మంత్రివర్యులు నారాయణ, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిస్తున్నాం.

## తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

## మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి



ప్రొద్దుటూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
నియోజవర్గం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వరరెడ్డి నగర్ నందు మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ అధిక సంఖ్యలో నమోదు



సిద్దవటం,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
మండల పరిధిలోని మాధవరం–1 గ్రామంలో రాష్ట్ర అధినాయకత్వం పిలుపుమేరకు, అన్నమయ్య జిల్లాతెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో శనివారం సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో పండుగ వాతావరణంలో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతున్నాయి. అని సభ్యత్వ నమోదు కార్యక్రమం వల్ల ప్రమాద బీమా పథకం వర్తిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల సంక్షేమ నిధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నారని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని ఏడాదికి, 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చిన ఘనత మా పార్టీకి దక్కుతుందని మా పార్టీపై సోషల్ మీడియాలో వైసిపి కార్యకర్తలు అసభ్యకరంగా పోస్టులు పెట్టారని వారందరికీ తగిన గుణపాఠం తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు బొడిచర్ల వెంకటరత్నం, హరి ప్రసాద్, గురవయ్య, చెన్నకేశవులు, మహేంద్ర, మామిళ్ళ మురళి కమల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వరదరాజు రెడ్డికి ఆహ్వానం

## అమర్ నాథ్ రెడ్డి




ప్రొద్దుటూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
ప్రొద్దుటూరులోని కామనూరు గ్రామం సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈడిఫై స్కూల్ కొరకు సంబంధించిన సిటీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ని ఆహ్వానించిన ప్రముఖ విద్యాసంస్థల అధినేత అమర్ నాథ్ రెడ్డి పూల గుచ్చాని అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## కోడి పందెం స్థావరం పై పోలీసులు మెరుపు దాడులు

## తాలూకా సిఐ కళా వెంకటరమణ



మదనపల్లె,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:–
సమీపంలో కోడి పందెం ఆడుతున్న పది మందిని అరెస్టు చేసినట్లు తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపారు. మండలంలోని బార్లపల్లి సమీపాన గుట్టల్లో పెద్ద ఎత్తున కోడి పందెం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే తన సిబ్బందితో వెళ్లి కోడి పందెం స్థావరం పై దాడులు నిర్వహించి, పదిమందిని అరెస్టు చేసి, వారి వద్ద ఎనిమిది వాహనాలు, రెండు పందెం కోళ్ళు, రూ.35,260 నగదు సీజ్ చేశామని సీఐ తెలిపారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం వారి బోల్తా

కలసపాడు,నవంబర్ 9.అక్షర టైమ్స్:–
మండలములోని చింతలపల్లి వద్ద డ్రైవర్ నిర్లక్ష్యము వలన యూరియా లారి బోల్తా పడింది. అయితే ఈ సారి విశాఖపట్నం నుండి కడప కు యూరియా లోడ్ వెళ్తున్న లారి అతివేగముగా నడపడం వలన స్పీడ్ అదుపులోకి రాక లారి బోల్తా పడింది అని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం లో ఎవరికి ఎటువంటి దెబ్బలు తగలలేదు. యూరియా లోడ్ లోని బస్తాలు మొత్తం క్రింద పడి పోయాయి. ఈ సంఘటన పై స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు

# ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ ప్రారంభం







– డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ మస్తానమ్మ గైనకాలజిస్ట్

నందలూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- నందలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ లో భాగంగా వైద్యాధికారులు డాక్టర్ శరత్ కమల్, విశ్వనాథ్ లు 35 మంది గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు డాక్టర్ మస్తానమ్మ గైనకాలజిస్ట్ 29 మంది గర్భవతులకు స్కానింగ్ నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటనారాయణ, సూపర్వైజర్ సునీల్ కుమార్, ఎం.ఎల్.హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొనిరి రాయల్ సేవా సమితి అధ్యక్షులు గంగనపల్లి శ్రీనివాస్ మరియు వారి బృందం వారు పేషెంట్స్ కొరకు 300 ఓపీ బుక్కులు ఇచ్చారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జంగం శెట్టి సుబ్బయ్య పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవం కడప మేయర్ సురేష్ బాబ







కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-జిల్లాలో గత ఎన్నికల్లో టీడీపీ కి సహకరించారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవం దేవుని కడపలో కడప మేయర్ సురేష్ బాబు ప్రమాణం చేశారు. కక్ష సాధింపు గానే నాపై ఆరోపణలు చేస్తున్నారు జిల్లా ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాషా, గ ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కమలాపురం సి ఎస్ ఎస్ ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ కళాశాల ఆవరణంలో క్రీడ పోటీలు

## - తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి







కమలాపురం,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- 68వ రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి బాల బాలికల అండర్ 14 రగ్బీ క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి పద్మవతి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుండి 13 జట్లు క్రీడలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి, మండల విద్యాధికారినిలు, మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

## - ఎపిటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి




కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన ఆర్థిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడపలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ 2018 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన కరువు బత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువుబత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. రాష్ట ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన 21వేల కోట్ల రూపాయల బకాయిలను ఎప్పుడు ఎవిదంగా చెల్లిస్తారో స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి నాలుగు నెలలు పూర్తయినా సరెండరులీవు బకాయిలను, ఎపిజియల్ఐ బకాయిలను చెల్లించలేదన్నారు. పియఫ్ ఋణాలను వెంటనే చెల్లించాలన్నారు. పి ఆర్సీ అమలులో జాప్యం జరుగుతోంది కావునా 30% శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. 12 వ పిఆర్సీ కమీషనర్ ను వెంటనే నియమించాలన్నారు. రెండు సంవత్సరాలుగా పదోన్నతులు చేపట్టకపోవడం వల్ల చాలా మంది ఉపాధ్యాయులు పదోన్నతులు పొందకుండానే పదవీవిరమణలు చేయడం వల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉన్నతపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్ల ఖాళీల వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. వెంటనే టీచర్ల పదోన్నతులను చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల మీద తీవ్ర ఒత్తిడికి గురిచేసే ఆన్ లైన్ కార్యక్రమాలను నిలిపివేయాలన్నారు. అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలను నాన్ రెసిడెన్షియల్ విధానంలో మండల, తాలుకా కేంద్రాలలో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్ భాష, శ్రీనివాసరెడ్డి, రాష్టకౌన్సిలర్లు బాస్కర్ రెడ్డి, సి.కె.శ్రీనివాసరెడ్డి, సురేంద్రనాధరెడ్డి, జిల్లా కార్యదర్శులు రాంభూపాల్ రెడ్డి, అబ్దుల్ సత్తార్, సుబ్బయ్య, క్రిష్ణారెడ్డి, ఆదిశేషారెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రవాణా యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కలిసిన

## జూపర్ ఎల్ఈడి, బి మీడియా ప్రతినిధులు





విజయవాడ/అన్నమయ్య జిల్లా,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- జూపర్ ఎల్.ఈ.డి, బీ మీడియా స్పోర్ట్స్ వారు హెల్త్ %ఽ% స్పోర్ట్స్ పై అమరావతిలో సంయుక్తంగా 10 కె రన్ నిర్వహించనున్నారు. ఈ 10k రన్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి సముఖత తెలియజేశారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రికి 10 కె రన్ నిర్వాహకులు క్యాంపు కార్యాలయంలో వివారించారు. క్రీడలపై భవిష్యత్తులో అనేక అవగాహన కార్యక్రమాలు అమరావతిలో చేస్తామని మంత్రి తెలిపారు. క్రీడా విభాగంలో ఆంధ్ర రాష్టాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# వీర బ్రహ్మేంద్ర స్వామి వంశంలో చదరంగంలో ఏకలవ్యుడు గా వరదరాజ స్వామి



బ్రహ్మంగారిమఠం,నవంబర్ 9.అక్షర టైమ్స్:-
బ్రహ్మంగారిమఠంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పూర్వ మఠాధిపతి కనిష్ఠ కుమారుడు వరద రాజ స్వామి జిల్లా స్థాయి చేస్ పోటీలలో ఎంపికయి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. కడప జిల్లా స్థాయిలో ఎన్నికయిన 5 మందిలో ఏ అకాడమి లో శిక్షణ పొందకుండా, కేవలం సొంత ఆట తీరుతో జిల్లా స్థాయిలో ఎన్నికయ్యారు. రాష్ట్ర టీం కి పోటీ పడడం అభినందించ వలసిన విషయం మఠాధిపతుల ఇంట ఇలా కడప జిల్లా పోటీల్లో గెలవడం ఇదే మొదటి సారి వరద రాజస్వామి కి చేస్ మీద ఆసక్తిని కలిగించింది. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆత్మ ప్రబోధంతో పూర్వపు మఠాధిపతి చే తదుపరి మఠాధిపతి గా నియామకం కాబడిన గోవిందస్వామి వారు చిరంజీవి వరద రాజ స్వామి అంతర్జాతీయ స్థాయిలో భారత తరపున అడి బహుమతులు తీసుకొచ్చే స్థితికి ఎదగాలని కుటుంబ సభ్యులు మరియు బ్రహ్మంగారిమఠం మండల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కలిసిన

బ్రౌన్ గ్రంధాలయ సలహా మండలి సభ్యులు



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-
జిల్లాలో బ్రౌన్ నూతన అదనపు భవన గ్రంధాలయాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ను కలిసిన జానమద్ది విజయ భాస్కర్ మరియు బ్రౌన్ గ్రంధాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్ కలసి బ్రౌన్ గ్రంధాలయం గురించి వివరించారు. తాను తప్పక గ్రంధా లయం సందర్శిస్థానని తెలిపారు. కలెక్టర్ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జానమద్ది విజయ భాస్కర్, సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్సి బాలికల హాస్టల్ ను సందర్శించిన బిజెపి మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి



జమ్మలమడుగు,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-
పట్టణం నాగులకట్ట వీధిలో ఉన్న యస్సి బాలికల విష ద్రావణం తాగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు మీడియాలో సమాచారం రాగా స్పందించి నేడు హాస్టల్ సందర్శించిన బిజెపి నాయకురాలు మెరుగు అరుణ కుమారి హాస్టల్ విద్యార్థులతో విచారించారు. వార్డెన్ బత్తల ప్రభావతి తో మాట్లాడి విద్యార్థుల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను జాగ్రత్త చూసుకోవాలని వార్డెన్ కీ సూచించారు. అనంతరం హాస్టల్ ప్రాంగణం పరిసరాలు శుభ్రం చేయాలని మునిసిపల్ కమిషనర్ కు తెలియజేయగా కమిషనర్ స్పందించిన త్వరగా చర్యలను తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ నాయకులు నరసింహులు, నాగరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల పట్ల కక్ష వద్దు సీపీఐ రామకృష్ణ



పోరుమామిళ్ల,నవంబర్ 9.అక్షర టైమ్స్:-
పోరుమామిళ్లలో నగరి బైరవ ప్రసాద్ మాట్లాడుతూ వాలంటీర్ల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం చంద్రబాబు లాంటి అనుభవం కల ముఖ్య మంత్రికి సరికాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. విజయవాడలో జరిగిన వాలంటీర్ల ఆవేదన-చంద్రన్నకు నివేదన సదస్సులో ఆయన మాట్లాడారు. చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరించే వారు కాదని అభిప్రాయపడ్డారు. త్వరలో సీఎం చంద్రబాబును కలసి వాలంటీర్ల ఆవేదనను తెలియజేస్తానని భరోసా ఇచ్చారు.

# జిల్లా కార్పొరేషన్ లో కొన్ని సంప్రదాయాలు పాటించాలి

## టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-
హరి టవర్స్ లో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కార్పొరేషన్ లో కొన్ని సంప్రదాయాలు పాటించాల్సిన అవసరం మేయర్ కు ఉందన్నారు. మహిళలను కించపరిచేలా ఉంది మేయర్ తీరు. మేయర్ సురేష్ బాబు కొత్తగా ప్రోటోకాల్ డ్రామాలకు తెరలేపారు. మహిళా ఎమ్మెల్యే ని మేయర్ అవమాన పరిచాడు. గతంలో వైసిపీ ఎమ్మెల్యే లను పక్కన కూర్చోబెట్టుకున్న మేయర్ కు ఇప్పుడు ప్రోట్కోల్ గుర్తుకు రావడంలేదని ఆయన అన్నారు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న చందాన మేయర్ సురేష్ తీరు. చూస్తుంటే అలానే ఉంది. వైసీపీలో ఒక పెద్దమనిషి ఎన్నికల్లో డబ్బులు తీసుకున్నాడు అని చెప్తే మేయర్ ఎందుకు దేవుని కడపలో ప్రమాణం చేసాడు. మరి ఆయనకే తెలియాలి, కమలాపురం, కడప ఎమ్మెల్యే లకు అవమాన పరిచేలా మేయర్ ప్రవర్తన ను తీవ్రంగా ఖండిస్తున్నాం. కార్పొరేషన్ లో ప్రజా సమస్య లను ప్రశ్నిస్తే మహిళా ఎమ్మెల్యే కు కుర్చీ లేకుండా చేస్తే సహించేది లేదు ప్రజలను అవమాన పరిచే విధంగా మేయర్, వైసిపీ అనుచరుల తీరు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు శ్రీనివాసులు, సి.ఆర్. వి ప్రసాద్, టిడిపి నాయకులు పాలెంపల్లి సుబ్బారెడ్డి, బెస్త సంఘం నాయకులు రాంప్రసాద్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కమ్యూనిస్ట్ కె.లింగమూర్తి కి నివాళి

– పి.ఆర్.ఎస్.వై.ఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-
జిల్లా కమ్యూనిస్ట్ ఉద్యమ సీనియర్ నాయకులు లింగమూర్తి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరనిలోటు అని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పి.ఆర్.ఎస్.వై.ఎఫ్) జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు తెలిపారు. కడప నగరంలోని స్వామి నగర్ లో లింగమూర్తి మృతదేహానికి వద్ద పిఆర్ఎస్ వైఎఫ్ నాయకులు నివాళులు అర్పించారు. కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి తన సుదీర్ఘ కమ్యూనిస్ట్ క్రియాశీలక ఉద్యమంలో 50 సంవత్సరాలు పైగా పేద ప్రజలు కోసం పని చేశారన్నారు. 84 ఏళ్ళ వయసులో కమ్యూనిస్ట్ ఉద్యమం కోసం అహర్నిశలు కృషి చేశారని, అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవటం బాధాకరమని, ఆయన జీవితాన్ని ఆస్తిని మొత్తం కమ్యూనిస్ట్ ఉద్యమం కోసం ధారపోసిన ఆయన అందరికి ఒక ఆదర్శ ప్రాయకుడిగా నిలిచారన్నారు.

# కమ్యూనిస్టు నాయకులు కే.లింగమూర్తి మృతికి సిపిఐ ధన నివాళి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-
సాయి నగర్ లో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కే. లింగమూర్తి మృతదేహానికి సిపిఐ నాయకులు నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ పులివెందుల తాలూకా, లింగాల గ్రామానికి చెందిన కే లింగమూర్తి విద్యార్థి దశలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై యువజన సంఘం జిల్లా నాయకుడిగా, సిపిఐ కడప పట్టణ కార్యదర్శిగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సిపిఐ తొలి తరం నాయకులైన గజ్జల మల్లారెడ్డి, కొన్న తోట వెంకటరెడ్డి, కె.వి నాగిరెడ్డి, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి, శివరామిరెడ్డి, వెంకట్రామిరెడ్డిలతో కలిసి అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారన్నారు. సోవియట్ రష్యా పర్యటన, ఐప్సో, ఇస్కఫ్ రంగాలను ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. లింగమూర్తి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు పి చెన్నకేశవరెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఎన్ వెంకట శివ, ఎం వి సుబ్బారెడ్డి, జి వేణుగోపాల్, మద్దిలేటి, పల్లవోలు రమణ, రమేష్, ఓబులేసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి



బద్వేల్,నవంబర్ 9.అక్షర టైమ్స్:-

జిల్లా ఎస్.సి.ఎస్.టి.విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని దళిత ప్రజాసంఘాల డిమాండ్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ లేకపోవడం వలన దళితుల సమస్యలు తీరటం లేదని బద్వేల్ దళిత ప్రజా సంఘాలు తమ నిరసన తెలియజేశారు. శనివారం బద్వేల్ లో దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా స్థాయిలోలో డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల దళిత గిరిజన చట్టాలు నిర్వీర్యమైతున్నాయని దళితులపై జరిగే దాడులను అట్రాసిటీ కేసులను ప్రభుత్వ పరంగా అడిగే వ్యక్తులు లేక నీరు గారు పోతున్నాయని అన్నారు. వెంటనే జిల్లా స్థాయిలో డివిజన్ స్థాయిలలో మానటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి దళితులపై జరిగే దాడులను ప్రశ్నించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు కాకపోవడం వల్ల సమస్యలు దళితులు పోలీస్ స్టేషన్ రెవిన్యూ ఆఫీసర్ చుట్టూ తిరుగుతున్నారని వాటికి సరైన న్యాయం జరగడంలో జాప్యం జరుగుతున్నదని అన్నారు. నూతనంగా వచ్చిన కడప జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత సీనియర్ నాయకులు బత్తలకూరి కేశవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పేదుళ్ళపల్లి శికామణి, సీనియర్ దళిత నాయకులు ఓ ఎస్ వి ప్రసాద్, సిపిఐ నాయకులు ఆకా చంద్రశేఖర్, కాడి సుబ్బయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి బాలికల హాస్టల్ లో ఇద్దరు విద్యార్థినీలు ఆత్మహత్యాయత్నం..!

జమ్మలమడుగు,నవంబర్ 9.అక్షర టైమ్స్:-

జమ్మలమడుగులోని యస్.సి.బాలికల హాస్టల్ గేటు బయట అపస్మానిక స్థితిలో పడిపోయిన విద్యార్థినిలువిషం తాగినట్లు సమాచారం రావడంతో గురువారం అర్ధరాత్రి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఆర్ చంద్ర హరిత సి నందిని జమ్మలమడుగులో ఓ ప్రముఖ డిగ్రీ కాలేజీలో చదువుతున్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో చంద్ర హరితను కర్నూలు ఆసుపత్రికి నందిని ని కడప రిమ్స్ కు తరలించారు. ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఖాజీపేటలో మాదిగల ఆత్మీయ సమ్మేళన కరపత్రాల విడుదల



ఖాజీపేట,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కడప జిల్లాకు రానున్న సందర్భంగా కాజీపేట అంబేద్కర్ సర్కిల్లో మాదిగల ఆత్మీయ సమ్మేళన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 తేదీన కడప జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఎం ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు జయరాముడు, మరియన్న, రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాదిగ ఉప కులాల వారు కార్యక్రమంలో పాల్గొనాలని లక్ష్మయ్య డొక్కల రాముడు సుబ్బమ్మ పిలుపునిచ్చారు.

## కాశినాయన మండలంను కరువు మండలం గా ప్రకటించాలనిసి.పి.యం.లీడర్




కాశినాయన,నవంబర్ 9.అక్షర టైమ్స్:-

సి.పి.యం పార్టీ ఆధ్వర్యంలో కాశినాయన మండలంను కరువు మండలంగా ప్రకటించానీ, ట్రూ ఆఫ్ కరెంట్ చార్జీలును ఉపసంహరించుకోవాలని, వెలుగోడు ప్రాజెక్టు ద్వారా కాశినాయన మండలం లోని వరికుంట్ల చెరువుకు సాగునీరు అందించాలని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, కాశినాయన మండలంలోని అన్ని గ్రామల వాసులకు పట్టాలు మౌళిక వసతులు కల్పించాలినీ తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కార్తీక శనివారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో గండి ఆంజనేయస్వామి

చక్రాయపేట,నవంబర్ 9.అక్షర టైమ్స్:-

మండలం మారెళ్ళ మడక పంచాయతీలో ఉన్న శ్రీ గండి ఆంజనేయ స్వామి దేవస్థానం సన్నిధిలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని వీరాంజనేయ స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు విరివిగా గండి వీరాంజనేయ స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకే సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు





రాయచోటి,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-

జిల్లా ఎస్పి కార్యాలయంలో గత కొద్దిరోజులుగా రాష్ట్రం లో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపి ప్రజలకు తెలియజేస్తున్న కారణంగా ఉద్దేశ్యపూర్వకంగా ఎదో ఒక సాకు చూపుతూ అరెస్టులకు గురి చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని రాజంపేట శాసన సభ్యులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే విధంగా పాలన సాగిస్తూ ఉంటే ఆ వైఫల్యాలను మా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ప్రజలకు చేరవేయడం నేరమా అని ప్రశ్నించారు మా వైసీపీ అధ్యక్షులు కానీ నాయకులు కానీ ఎక్కడైనా మహిళలను కించపరిచే విధంగా పోస్టు పెడితే తీవ్రంగా ఖండించే వాళ్ళమని, కూటమి ప్రభుత్వం మా వైసీపీ పార్టీ అధ్యక్షుని కుటుంబం పైన మాజీ మంత్రుల పైన మహిళా నాయకురాళ్ళ పైన ఎంత అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడుతున్నారో మీకు కనపడలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల పైన ఇదే విధంగా ఎవరైతే మహిళల పట్ల వ్యక్తిగత విషయాల పట్ల పోస్టు పెడుతున్నారో వారిపైన కేసులు పెట్టగలిగే విధంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మా పార్టీ మహిళలను కించపరిచే విధంగా వున్న వారికి పూర్తిగా వ్యతిరేకమా అన్నారు. ప్రభుత్వం చేసే అక్రమాలను, వైఫల్యాలను వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ప్రజలకు తెలిసే విధంగా పోస్టు పెడుతూ ఉంటే అక్రమ అరెస్టులు చేస్తే శాసనసభ్యులమైన మేము మా వైసీపీ నాయకులే స్వయంగా పోస్టు పెట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు మీ తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని అన్నమయ్య జిల్లాలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా తాము అండగా ఉంటామన్నారు.

## డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో జాప్యం ఎందుకు.?

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్**



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వివిధ రకాల కారణాల చేత డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల లో జాప్యం తగదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది అన్నారు. గత ప్రభుత్వం ఒక్క డిఎస్సీ కూడా వదలకుండా నిరుద్యోగులను మోసం చేయడంతో నిరుద్యోగులు విసిగి వేసారి ఉద్యోగాల కోసం మార్పు కోసం రాష్ట్రంలోని నిరుద్యోగులు గంపగుత్తగా కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించడంలో నిరుద్యోగులు కీలక పాత్ర వహించారు అన్నారు. తదనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు డిఎస్సీ పై మొదటి సంతకం చేశారు కానీ గడిచిన నాలుగు నెలలు అవుతున్నా డిఎస్సీ నోటిఫికేషన్ రాలేదు అన్నారు. టెట్ అన్నారు తర్వాత ఫలితాల విడుదల అన్నారు అదిగో, ఇదిగో డిఎస్సీ నోటిఫికేషన్ అన్నారాని ఉరిస్తున్నారు. కానీ ఇప్పటికీ నోటిఫికేషన్ రావడం లేదు అన్నారు. ఇప్పుడు కృష్ణ,గుంటూరు జిల్లాలలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ కారణంగా మళ్ళీ నోటిఫికేషన్ విడుదల కాదేమో అని నిరుద్యోగుల్లో భయాందోళన మొదలైంది అన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ కోసం సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో శిక్షణా తీసుకుంటూ వున్నారని అన్నారు. ప్రభుత్వం వీరి సమస్యను గుర్తించి డిఎస్సీ నోటిఫికేషన్ పై క్లారిటీ ఇచ్చి నోటిఫికేషన్ విడుదల లో జాప్యం చేయకుండా విద్యా శాఖ మంత్రి లోకేష్ చూడాలని కోరుతున్నామని అన్నారు.

# అధికారులరా తీరు మార్చుకోండి







- లేదంటే కఠిన చర్యలు తప్పవు చమర్తి హెచ్చరిక
- తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

సుండుపల్లె,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:-

మండలంలోని అధికారులు తీరు మార్చుకోవాలని, ప్రభుత్వం మారి ఐదు నెలలు గడుస్తున్న ఇంకా చాలామంది అధికారులు వైసీపీ ప్రభుత్వం ఉందనే భ్రమలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హెచ్చరించారు. శనివారం పార్టీ అధ్యక్షులు కళ్ళి రెడ్డప్ప అధ్యక్షతన టిడిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అధికారుల తీరుపై అనేక ఫిర్యాదులు చేశారు. ఏమాత్రం సహకరించడం లేదని, వైసీపీ ప్రభుత్వంలో ఉన్నట్లు ఇప్పుడు వారికే వంత పాడుతున్నారని, టిడిపికి వ్యతిరేకంగా పనిచేసే శక్తులకు సహకరించినందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని ఇలా అయితే మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు చమర్తి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అధికారులు ఇంకా వైసీపీ పాలనలో లాగా ఆ నాయకులు చెప్పినట్టు వ్యవహరిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాగే నిబంధనల మేర వ్యవహరించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టిడిపి నాయకులకు, కార్యకర్తలకు గౌరవం ఇస్తూ అధికారులు మండల అభివృద్ధి పై దృష్టి సారించాలని, అలా కాకుండా పాత వాసన పోగొట్టుకోకుండా ముందుకు వెళితే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎంతో గౌరవం ఇస్తుందని, అందుకే తాము కూడా గౌరవంగానే ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని కోరుతున్నామని, కొందరు అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కళ్ళి రెడ్డప్ప, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, రాయవరం సర్పంచ్ షరీఫ్, రఫీ, సీనియర్ నాయకులు శివరామ్ నాయుడు, రాజగోపాల్ నాయుడు, ఎస్సీ నాయకులు చంద్రమౌళి, మండల పార్టీ అధికార ప్రతినిధి కిరణ్ చౌదరి, ఐ.టీడీపీ అధ్యక్షులు ఎల్వి రమణ, తెలుగు యువత అధ్యక్షులు సురేష్ నాయుడు, బూత్ ఇంచార్జ్ ఇస్మాయిల్, టిడిపి నాయకులు రాజా నాయుడు, మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు కత్తి అమర్నాథ్ రెడ్డి, మస్తాన్ శెట్టి,శివా రాయల్, నంద్యాల శివప్రసాద్, మంగీలా సురేష్, పురుషోత్తం రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడులో ఘనంగా జిల్లా స్థాయి లగోరి సెలక్షన్స్








దువ్వూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్:-

మండలం గుడిపాడు గ్రామంలోని శ్రీ శంకరాచార్య హై స్కూల్ నందు శనివారం జిల్లా స్థాయి లగోరి సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయి సెలక్షన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్వేలి రామకృష్ణారెడ్డి ప్రారంభించడం జరిగింది. తదనంతరం పది గంటలకు సెలక్షన్స్ ప్రారంభం కాగా జిల్లా వ్యాప్తంగా దాదాపు పది పాఠశాలలు పాల్గొనగా మధ్యాహ్నం భోజన విరామ సమయం వరకు సెలక్షన్స్ జరిగాయి. ఈ సెలక్షన్స్ కార్యక్రమాన్ని కడప జిల్లా లగోరి సెక్రటరీ ఈర్ల సంజీవ రాయుడు పర్యవేక్షణలో మరియు వనిపెంట జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు మూడే రామ్ నాయక్ రిఫరీగా నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొనగా వారందరికీ శ్రీ శంకరాచార్య హై స్కూల్ యాజమాన్యం ఏర్పాట్లు చేయడం జరిగింది. ముగింపు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం బహుమతుల కోసమే కాకుండా జీవితాంతం ఏదో ఒక ఆటను కొనసాగిస్తే అనేక వ్యాధులకు దూరంగా ఉంటూ శారీరక దృఢత్వాన్ని పొందుతారని తద్వారా ప్రస్తుత తరుణంలో విరివిగా చూస్తున్న గుండె జబ్బులు తదితర సమస్యల నుంచి గట్టు ఎక్కవచ్చని తెలిపారు. కార్యక్రమం చివరిలో సాంస్కృతిక కార్యక్రమాలు అతిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ప్రైవేట్ ఆసుపత్రుల నిలువు దోపిడీని అరికట్టాలి

- బద్వేల్ లోని ప్రైవేటు ఆసుపత్రి లలో అనవసరమైన పరీక్షలతో వేలకు వేల రూపాయలు గుంజుతున్న వైద్యులు
- నిద్రపోతున్న జిల్లా వైద్య శాఖ అధికారులు
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



బద్వేల్,నవంబర్ 9.అక్షర టైమ్స్:-

పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రులు పనిచేస్తున్న వైద్యులు పేదలు వైద్యం కోసం వెళితే వారి దగ్గర నుండి అనవసరమైన పరీక్షలతో వేలకు వేల రూపాయలు గుంజుతున్నారని అనేక దఫాలుగా జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిద్రపోతున్నట్టు నటిస్తున్నారని అలాంటి వారి పైన జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. శనివారం బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ బద్వేల్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ముడమాల ఓబుల్ రెడ్డి ఉప్పులూరు బాల గురవయ్య లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని చిన్నపాటి రోగంతో వచ్చిన అనేకమంది పేద ప్రజలను రకరకాల పరీక్షల పేరిట నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రకరకాలుగా ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి తద్వారా వైద్యం కాస్త పేద ప్రజల పట్ల శాపంగా మారిందని వారు అన్నారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్యులు అర్హత లేకున్నా అక్కడ పనిచేస్తున్నటువంటి నర్సులతో రకరకాలు రోగులకు వైద్యం అందిస్తూ పబ్బం గడుపు కుంటున్నారు. అలాగే కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ప్రైవేట్ ఆస్పత్రిలో క్లినిక్ నడుపు తున్నటువంటి వారికి ఎటువంటి అర్హత లేకపోయినప్పటికీ వారిచేత మందులు పంపిణీ చేస్తున్నారని వారు తెలిపారు. ఆసుపత్రిలో అవగాహన లేని అర్హత లేని సిబ్బందితో వైద్యులు పనిచేస్తూ రోగాల పాలిట యముడిలా తయారవుతున్నారని ప్రచారం బద్వేల్ పట్టణంలో బాగా జరుగుతుందన్నారు ఎటువంటి అర్హత లేనటువంటి వారి చేత వివిధ రకాల పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసుకొని ఆ పరీక్ష కేంద్రాలలో అనుభవం లేని టెక్నీషియన్ నీ పెట్టి అనుభవం లేకపోవడం వల్ల తప్పుడు మెడికల్ రిపోర్టులు కూడా ఇస్తున్నారని వారన్నారు బద్వేల్ చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే అనేక మంది రోగుల వద్ద వివిధ రకాల పరీక్షలు పేరిట ప్రైవేటు వైద్యులు లక్షల రూపాయలు దోచుకున్నట్లు అలాగే మాములు కాన్పులు అవుతున్నప్పటికీ వారికి ఆదాయం ఉండదని సిజరిన్ చేసి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అర్హతలేని పరీక్ష కేంద్రాలు మందులు దుకాణాలు ఏర్పాటు చేసి రోగుల వద్ద నుంచి వేలకు వేలాది రూపాయలు స్వాహా చేస్తున్నారని ప్రైవేట్ ఆస్పత్రిలో మందుల దుకాణాలలో నాసిరకమైన మందులు రోగులకిచ్చి వారిని నిలువ దోపిడీకి గురి చేస్తున్నారని ప్రభుత్వా న్నిబంధనల ప్రకారం అర్హత లేని వైద్యులు వైద్యం చేస్తే చట్ట ప్రకారం వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు కలిగి వైద్యం అందించాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ ప్రభుత్వ సూచనలను ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు తూట్లు పొడుస్తున్నారు పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన వైద్యులు వైద్య వృత్తికి తూట్లు పొడుస్తూ ప్రజలను నిలువ దోపిడీకులు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఏ ఒక్క ఆసుపత్రి గాని పార్కింగ్ స్థలం కూడా సక్రమంగా లేదని వారు తెలిపారు. ఈ విషయాలన్నీ జిల్లా వైద్య అధికారులకు తెలిసినప్పటికీ వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్నటువంటి ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వ అనుమతులు పాటించినటువంటి ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలని ఓపిరేట్లు తగ్గించాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

## వెంకటేశ్వర, అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన బిక్ష లో పాల్గొన్న అకేపాటి

రాజంపేట,నవంబర్ 9.అక్షర టైమ్స్:-పట్టణంలోని నూనివారిపల్లి రోడ్డులోని కొత్త రాజ స్వగృహంలో శనివారం వెంకటేశ్వర స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప,వెంకటేశ్వర స్వామి మాల,ధరించిన స్వాములకు కొత్త రాజ స్వగృహంలో బిక్ష ఎర్పాటు చేశారు ఈ బిక్ష లో శాసన సభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొని స్వాములకు బిక్ష వడ్డించారు. ఈ బిక్షలో శాసన సభ్యుల వెంట రాజంపేట జడ్పిటిసి పెంచలయ్య, కళ్యాణ్ రెడ్డి, సుబ్బరాజు, దండు గోపి, హరి సోంబత్చిన శ్రీను వాసులు, తదితరులు పాల్గొన్నారు.







# తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ కు ఘన నివాళి

రాజంపేట,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- వేల పద్యాలను రచించి ప్రజల మన్ననలందుకొని ప్రజాకవిగా కీర్తి గడించిన యోగి వేమనను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనుడు చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ అని తెలుగు భాషా సంరక్షణ సమితి నాయకులు కొనియాడారు. తెలుగు సూర్యుడుగా వెలిగిన సిపి బ్రౌన్ మహాశయుని 226 వ జయంతి నేపథ్యంలో స్థానిక జవుళీ బజారులోని సరస్వతీ విద్యా మందిరంలో తెలుగు భాషా సంరక్షణ సమితి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బివి నారాయణరాజు, తెలుగు ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూ



మహానుభావులు తాము జీవించిన కాలంలో పదిమందికీ మేలు చేసే ఎన్నో మంచి పనులు చేసి పది కాలాల పాటు గుర్తుండిపోతారని అటువంటి వారిలో తెలుగు భాషకు సేవ చేసిన విదేశీయుడు సిపి బ్రౌన్ ఒకరని వారు పేర్కొన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా విధులు నిర్వహించేందుకు సిపి బ్రౌన్ ఆంధ్ర ప్రాంతానికి విచ్చేసి కడపలో నివసించి తన జీతాన్ని, జీవితాన్ని తెలుగు భాషకు అంకితం చేసి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేశాడని వారు కొనియాడారు. విదేశీయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాష పట్ల మమకారాన్ని చూపి అనేక తాళపత్ర గ్రంథాలను సేకరించి భద్రపరిచి తెలుగు జాతికి అందించిన మహోన్నత వ్యక్తి అని వారు శ్లాఘించారు. నేడు తెలుగు భాష పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతున్న ప్రస్తుత తరుణంలో భాషీయులందరూ చైతన్యవంతులై భాషను కాపాడుకోకపోతే కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రతి ఒక్కరూ అన్ని సందర్భాలలో భాషాభిమానాన్ని చూపి తెలుగును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోదూరు గౌరీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, దయాకర్, పావని, పుష్పలత, శ్రావణి, మౌనిక, మస్తానీ, సబీహ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి ఎన్నికల సంస్థాగత ప్రక్రియ ప్రారంభం

రాయచోటి,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- స్థానిక సాయిశుభ కల్యాణ మండపంలో శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు నర్సింగరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా బిజెపి సభ్యత్వము క్రియాశీలక సభ్యత్వము పూర్తిచేసుకుని ఎన్నికల ప్రక్రియను జాతీయ పార్టీ పిలుపుమేరకు ప్రారంభించామన్నారు బూతు స్థాయి, శక్తికేంద్రాలు ఏర్పాటు మండల అధ్యక్ష ఎన్నిక అనంతరం జిల్లా అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మండల ఎన్నికల అధికారులుగా జిల్లాలో సీనియర్ నాయకులను నియమించామన్నారు. నరసింహ రావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ ఉంటుందన్నారు. అనంతరం నంద్యాల జిల్లా ఇన్చార్జి కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఎక్కువ సభ్యత్వం చేసినటువంటి పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని ఇప్పటికే సుమారు 50 రోజుల్లో 11 కోట్ల సభ్యత్వం చేసి ముందుకు వెళ్తున్న పార్టీ అని రాష్ట్రంలో ఇప్పటికే 25 లక్షల సభ్యత్వంతో పార్టీ ముందుకు వెళ్తుందని రాబోవు రోజుల్లో అటు కేంద్రం ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీలతో కలిసి ప్రజలకు మరింత చేరువవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రాజధానికి 15 వేల కోట్ల డబ్బులు ఇవ్వడంలో గానీ రాజధానికి రైలు రోడ్డు ఏర్పాటు చేయడంలో గాని పోలవరం కు నిధులు కేటాయించడంలో గాని జాతీయ రహదాలకు వేలకోట్ల రూపాయలు నిధులు అందించడంలో గాని ఇలా అనేక రకంగా రాష్ట్రానికి సహకరిస్తున్నటువంటి కేంద్ర పార్టీకి వారు





కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండడం వల్లే ఇది సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సభకు అధ్యక్షత వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో కెళ్ళి ప్రజా సమస్యలపై మాట్లాడలేక చెప్పడం రాయలసీమ బిడ్డగా అది సిగ్గుచేటన్నారు మీరు అసెంబ్లీ కెళ్ళి ప్రజా సమస్యల మీద మాట్లాడాలని లేకపోతే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహా అధికారులు పులి నరేందర్ రెడ్డి, గోరంట్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కృష్ణమూర్తి, ఆనంద్, గజపతిరాజు, నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉర్దూ అంగన్వాడి కేంద్రాలు స్థాపించండి

## - అంజుమన్ తరఖి ఉర్దూ

కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- నగరంలోని ఎస్ కే ఆర్ %ఒ% ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఉర్దూ సెమినార్ కు చైర్మన్ సత్తార్ ఫైజి అధ్యక్షత వహించగా కన్వీనర్ గా సయ్యద్ హిదాయతుల్లా లు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, ఆర్ శ్రీనివాసులు రెడ్డి, జాతీయ ఉర్దూ సెమినార్ చీఫ్ ప్యాటర్న్ అమీర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉర్దూ భాషా కు కాపాడాల్సిన, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఉర్దూ పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీకి, ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు వెంటనే స్థాపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మైనారిటీల పక్షపాతి అని, మైనార్టీల అభివృద్ధికి, ఉర్దూ విద్యాసంస్థల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ఉర్దూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాల కొరత ఉందని తెలిసిందని, సొంత ఖర్చులతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఫాతిమా మెడికల్ కాలేజ్ విద్యార్థుల అడ్మిషన్ సమస్యలన్నీ పరిష్కరించి వారి భవిష్యత్తుకు కు కాపాడమన్నారు. త్వరలోనే అంజుమన్ తరఖి ప్రతినిధుల బృందం తో కలిసి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి రాష్ట్రం లోని ఉర్దూ విద్యా సంస్థల సమస్యలు తెలుపుతామని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అమీర్ బాబు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి, ఉర్దూ భాషాభివృద్ధికి, ఉర్దూ విద్యాసంస్థల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని, ఆయన హయాంలోనే ఉర్దూకు రెండో అధికార భాష హోదా కల్పించారని, ఉర్దూ స్పెషల్ డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశారని రోషిని పథకం ద్వారా ఉర్దూ పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. అనంతరం అతిథులందరూ కలిసి పలు పుస్తకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సలీం బాష, ఉర్దూ డిపార్ట్మెంట్ అధ్యక్షురాలు షాజియా బేగం, విద్యార్థులు విద్యార్థినులు పలు సమస్యలపై ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా మెడికల్ కళాశాల కరస్పాండెంట్ జవ్వాద్ సాహెబ్, సంఘ సేవకులు సయ్యద్ సలాహుద్దిన్, సీనియర్ నాయకులు అష్రఫ్ అలీ ఖాన్, నజీర్ అహ్మద్, టిడిపి నాయకులు జిలానీ బాషా, అధ్యాపకులు డాక్టర్ సత్తార్ సాహిర్, డాక్టర్ అమీనుల్లా, డాక్టర్ అయ్యుబ్ హుసేన్, షఫీవుల్లా ఖాన్, డాక్టర్ సంజీరి, ఫైజుల్లా, డాక్టర్ ఖాజా పీర్, డాక్టర్ అబ్దుల్ వారిస్, సర్దార్, డాక్టర్ నఖివుల్లా ఖాన్, అంజుమన్ సభ్యులు సయ్యద్ రహమతుల్లా







నజీర్ భాష, పర్వేజ్, యూనుస్, వాహిద్, మక్బూల్, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాష, రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, పెద్ద సంఖ్యలో ఉర్దూ భాషా అభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కడపలో నవంబర్ 14న ఎల్ఐసి యూనియన్ కళాజాత (ఆట-మాట-పాట)

## - యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్




కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- నవంబర్ 14న ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో సాయంత్రం 5.30 నుండి 8 గంటల వరకు జరిగే ఆట-పాట-మాట (కళాజాత) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎల్ఐసి సంఘాల నేతలు రఘునాథ్ రెడ్డి, చంద్రపాల్, సుధీకర్, సంజయ్, నిత్యానంద రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయ ఆవరణలో పోస్టర్ విడుదల, వివిధ రంగాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి. యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ అధ్యక్షతన వారు మాట్లాడుతూ బెంగళూరులో జరిగే యూనియన్ జోనల్ మహాసభ నేపథ్యంలో హైదరాబాదు నుండి బెంగళూరు వరకు 4 రోజులపాటు 25 మంది ఎల్ఐసి సిబ్బందితో కూడిన కళాకారుల బృందం కడపకు నవంబర్ 14న చేరుకుని కళారూపాల ప్రదర్శన ఇస్తుందని అన్నారు. దీన్ని నగర ప్రజానీకం, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజా సంఘాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎల్ఐసి బలంగా ఉండడం అవసరమని, ప్రభుత్వ రంగ సంస్థలే దేశ భవిష్యత్తుకు ప్రాణాధారమన్న చైతన్యాన్ని పెంచడం ఈ కళాజాత ఉద్దేశమని అన్నారు. ఆర్థిక సంక్షోభాల సమయాల్లో దేశాన్ని ఆదుకున్నది ఎల్ఐసి, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలే అని అన్నారు. ఆహార ధాన్యాల స్వయం సమృద్ధికి, ఉపాధి కల్పనకు కారణమైన రైతాంగానికి, వృత్తిదారులకు ఆర్థిక మద్దతు అందించేది ప్రభుత్వ రంగ బ్యాంకులేనని అన్నారు. పోస్టల్, టెలికం, రైల్వే, ఆయిల్, విద్యుత్, రవాణా, స్టీల్ రంగాలకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థలు లేని దేశాన్ని, దాని ఆర్థిక స్వావలంబనను మనం ఊహించుకోలేమని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రాధాన్యతను చాలా కళాత్మకంగానూ, ఉద్బోధకంగానూ, చైతన్యపూరితంగానూ ప్రదర్శించే కళాజాత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో నేతలు అక్బర్, అమీనా పర్వీన్, శ్రీనివాసులు ఇన్సూరెన్స్, కామనురు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ సిఐటియు, రాజామణి మహిళా రంగం, రామకృష్ణారెడ్డి పెన్షనర్స్ సుదర్శన్ రెడ్డి విద్యుత్ కుమారస్వామి మేధావుల సమాఖ్య పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో లక్ష్మీ రాజా, మహేష్, గునిశెట్టి శ్రీనివాసులు ఉపాధ్యాయలలిత, అజీజ్, జగదీష్ బ్యాంకింగ్, సుబ్బారెడ్డి, రమణయ్య పోస్టల్ రామాంజుల రెడ్డి మెడికల్ రెప్)రాజు సిరికల్చర్, వెంగల్ రెడ్డి, సుబ్బరామయ్య మెడికల్ రంగాల నేతలు పాల్గొన్నారు.

# పునీత యోహాను వారి దేవాలయం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జూబ్లీ వేడుకలు





కలసపాడు,నవంబర్ 9.అక్షర టైమ్స్:- మండలంలోని రోమన్ క్యాథలిక్ చర్చి పునీత యోహాను వారి దేవాలయం విచారణ గా ఏర్పడి సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలసపాడు విచారణ గురువు ఎవిడెంట్ ఫాదర్ మనోహర్ చర్చి అభివృద్ధికి తీవ్ర కృషి చేశారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కడప నేత్రాణులు మహాగణత వహించిన గాలి బలి తండ్రి ని మొదట ఆర్టీసీ బస్టాండ్ నుండి ఊరేగింపుతో చర్చి వరకు తీసుకొని వచ్చారు. అనంతరం గురుపుంగవులతో కలిసి కడప, ఖమ్మం, నేత్రాణులు సగిలి ప్రకాష్ దివ్య బలిపూజను ప్రారంభించారు. అనంతరం కంభం ఏత్రాణులు మాట్లాడుతూ, కుల, మత, వర్గ, వర్ణ, విచక్షణ భేదం లేకుండా అందరూ శాంతి మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కలసపాడు ముద్దుబిడ్డ లైన పసుపుల శ్యామ్ తమ అమూల్యమైన ప్రజల మనసును దైవ ప్రేరణతో ఊగిసలాడే విధంగా చక్కటి సందేశాన్నిస్తూ తమ మాతృ విచారణ అయిన చెప్పాడు ఏమి ఇచ్చింది అనే విశిష్టతను గురించి తెలియజేశాడు. మన ఆధ్యాత్మిక జీవితమంతా రోమన్ క్యాథలిక్ ఏర్పడినప్పటి నుండి రెండు మంది గురువులను 6 మంది కన్యా స్త్రీలను వారిలో అభిశక్తుడైన ఖమ్మం పీఠాధిపతులుగా ఎన్నిక కాబడిన సగిలి, ప్రకాష్ తండ్రి విచారం నుండి ఎన్నిక కావడం మాకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో ఒక్కొక్క కుటుంబం నుండి ఒక్కొక్క కన్యశ్రీ , ఒక్కొక్క గురువు కావాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత అయిన ఎస్ భజన పుల్లయ్య నేతృత్వంలో చక్కటి భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కళాకారులకు గురువులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఫాదర్ మనోహర్ ఫాదర్, శ్యామ్ పసుపుల, విచారణ కమిటీ సభ్యులు యూత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

## - టీడీపీ నియోజకవర్గం మహిళ నాయకురాలు ముక్కా వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్





రైల్వే కోడూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్:- ఓబులవారిపల్లి మండలం చిన్నాఓరంపాడు కమ్మపల్లి గ్రామ వాస్తవ్యులు కృష్ణవేణి (పెద్దక్క) అకస్మాత్తుగా మరణించగా వారి పార్థవ దేహానికి టీడీపీ నియోజకవర్గం మహిళ నాయకురాలు ముక్కా వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు పూలమాలవేసి వారికి ఘన నివాళి అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రైల్వే కోడూరు పట్టణంలోని బలిజ వీధి వాస్తవ్యులు అరిగెల వెంకటయ్య అకస్మాత్తుగా మరణించగా వారి పార్థవదేహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులర్పించారు. ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లి గ్రామ వాస్తవ్యులు పోత్తపి నారాయణ అకస్మాత్తుగా మరణించగా వారి పార్థవదేహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళి అర్పించారు.

# కూటమి ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలకు ఎవరు బెదిరే వారు ఇక్కడ లేరు

## కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- కడప జిల్లాలో పోలీసుల అక్రమ అరెస్టులు, కూటమి ప్రభుత్వ తీరుపై ఎంపి అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి కార్యకర్తలను, నాయకులను పగలు రాత్రిళ్ళు తేడా లేకుండా పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మా పిఏ రాఘవరెడ్డి నిత్యం పోలీసులతో మాట్లాడే వ్యక్తి కానీ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయన ఇంటికి రాత్రులు వెళ్లి ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. లాఠీలతో డోర్లు కొట్టి ఇంట్లో వస్తువులను చిందరవందర చేసిభయపెట్టారు భయాందోళన గురి చేయకుండా స్టేషన్కు రావాలని పిలిచినా రాఘవ వెళ్లేవాడు. అలాంటిది ఇంటికి వెళ్లి భయభ్రాంతులకు గురి చేయాల్సిన అవసరం పోలీసులకు ఏముంది.?ఇలా రాత్రిళ్ళు పోలీసులు చేస్తున్న తీరు రౌడీలను తలపిస్తుంది ప్రతిరోజు రాత్రిళ్ళు వైసిపి కార్యకర్తలను భయాందోళనకు గురి చేయడమే పోలీసులు పనిగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వ మాటలు విని నడుచుకుంటున్న పోలీసులను చూసి భయపడేవారు ఎవరూ లేరాన్నారు. వర్ర రవీంద్రారెడ్డిని నిన్న మహబూబ్నగర్ జిల్లాలో అరెస్టు చేసినట్లు ఎల్లో మీడియానే రాసింది. కానీ పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి వాస్తవాలు తెలియకుండా మాట్లాడుతున్నారు. వర్ర రవిని పోలీసుల అరెస్టు చేయలేదని వైసీపీ సోషల్ మీడియా అంతా తప్పుడు ప్రచారం చేస్తూందన్నారు. వర్రా రవి అరెస్టుకు పోలీసులకు ఎలాంటి సంబంధం లేదని వర్రా రవికి ఏదైనా జరిగితే వైసిపిదే బాధ్యత అంటూ బీటెక్ రవి మాట్లాడారు. వాస్తవాలు తెలియకుండా బీటెక్ రవి ఇలా అబద్ధాలు మాట్లాడితే ఫూల్ కావడం తప్ప మరొకటి కాదునిన్న రాత్రి అంతా కడప డిటిసిలో వర్రా రవిని వేధించారు. కర్నూల్ రేంజ్ డీఐజీ, అన్నమయ్య జిల్లా ఎస్పీలు దగ్గరుండి వర్రా రవిని వేధించారు. తప్పుడు కేసులు బనాయించాలని వర్రా రవిని పోలీసులు వేధిస్తున్నారు వర్రా రవి, వైసిపి కార్యకర్తల పట్ల పోలీసులు చేస్తుంది. తప్పు పోలీసులు తప్పు చేస్తే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరు పోలీసుల చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. తక్షణం వర్రా రవిని కోర్టులో హాజరు పరచాలి, టిడిపి నాయకుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్న పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాను. టిడిపి నేతల చెప్పుడు మాటలు మానుకొని, పోలీసులు లా అండ్ ఆర్డర్ పై దృష్టి సారించాలి, పోలీసుల తీరు మార్చుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. కూటమి ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలకు ఎవరు బెదిరే వారు ఇక్కడ లేరాన్నారు.

# సెంట్రల్ జైల్లో ఉన్న నేట్ల పల్లె శివరాం, రామాంజనేయుల ను పరామర్శించిన రెడ్యం

## - వారికి ధైర్యం చెప్పిన రెడ్యం



కడప,నవంబర్ 9.అక్షర టైమ్స్:- సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మైదుకూరు మండలం, పెద్ద శెట్టి పల్లెకు చెందిన వైఎస్సార్ సిపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేట్లపల్లి శివరాం, వైఎస్సార్ సిపీ మండల నేత నేట్లపల్లె రామాంజనేయులును వైఎస్సార్ సిపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వారి సతీమణులు, సమీప బంధువులతో కలిసి శనివారం పరామర్శించారు. మాకు ఎలాంటి సంబంధం లేని కేసుల్లో మమ్మలను అక్రమంగా తెదేపా నేతలు ఇరికించి మమ్మలను ఇబ్బందుల పాలు చేశారని నేట్లపల్లె శివరాం, రామాంజనేయులు రెడ్యం దృష్టికి తెగా మీకు నేను, నాతోపాటు వైఎస్సార్ సిపీ, వైసిపీ నేతలంతా ఉన్నారని మీరు ధైర్యంగా ఉండాలని రెడ్యం వారికి చెప్పారు. శివరాం, రామాంజనేయులను పరామర్శించిన వారిలో శివరాం భార్య నేట్లపల్లె గీత సౌజన్య, రామాంజనేయులు భార్య నేట్లపల్లి భాగ్య జ్యోతి, బావ అక్క వైసిపీ కమలాపురం నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆదిమూలం వెంకట శివయ్య యాదవ్, ఆదిమూలం రామ తులసి, వైసిపీ ఖాజీపేట మండల నేత మల్లె ఓబయ్య యాదవ్ లు ఉన్నారు.

# అక్రమ మద్యం తరలించే వ్యక్తి అరెస్ట్

## సి.ఐ ఎస్.కే రోషన్



వల్లూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్ బ్యూరో:- సి.ఐ యస్ కే రోషన్ కు రాబడిన సమాచారం మేరకు దిగోపల్లె వద్ద అక్రమ మద్యం తిసుకువెల్లె వ్యక్తిని వల్లురు పోలిసులు అరెస్ట్ చేశారు. పది మద్యం బాటిల్లు పట్టుకుని పోలిసులు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశారు.

## కారులో తరలిస్తున్న 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం.. ఒకరు అరెస్టు




రైల్వే కోడూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్:-
మండల పరిధిలోని ఎం.బావి వద్ద జాతీయ రహదారిలో కారులో తరలిస్తున్న 6 ఎర్రచందనం దుంగలతో పాటు కారును స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి సూచనల మేరకు కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్, అటవీ శాఖకు చెందిన ఎఫ్ బీఓ నాగేశ్వర్ నాయక్ బృందాలు తిరుపతి-కడప జాతీయ రహదారిలో రెడ్డిపల్లి చెరువు సమీపంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. తనిఖీలను చూసి, ఒక కారులోని ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నించగా టాస్క్ ఫోర్సు పోలీసులు ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని కడప జిల్లా ఒంటిమిట్టకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారులో దాచి ఉంచిన ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వ్యక్తిని, ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్రమంత్రులు...

## అయితే ఏంటీ...

విజయవాడ, నవంబర్ 9, అక్షర టైమ్స్:-
కేంద్రంలోనూ,రాష్ట్రంలోనూ తెలుగుదేశం పార్టీ అనుకూల ప్రభుత్వాలే ఉన్నాయి.పైగా టిడిపి సహకారం లేనిది కేంద్ర ప్రభుత్వం నడవని పరిస్థితి.ఈ తరుణంలో టిడిపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులపై చంద్రబాబు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఏపీలో అభివృద్ధి పనులపై దృష్టి సారించింది కూటమి ప్రభుత్వం.ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే..పెద్ద ఎత్తున అభివృద్ధి చేపట్టాలని భావిస్తోంది.అందులో భాగంగా రూ.5407 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఎన్టీఆర్, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం అనకాపల్లి, కృష్ణ, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లనిర్మాణాన్ని ప్రారంభించారు సీఎం చంద్రబాబు.అయితే ఇచ్చాపురంలో జరిగిన కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరు కాలేదు. దీంతో సీఎం చంద్రబాబు చురకలాంటించారు. గుంటూరు జిల్లా తాళ్లాయపాలెంలో 55 కోట్లతో నిర్మించిన కె.వి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అక్కడ నుంచి మిగతా జిల్లాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సీఎం చంద్రబాబు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో జరిగిన కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎందుకు రాలేదని కలెక్టర్ ను ప్రశ్నించారు.కార్యక్రమానికి ఆహ్వానం పంపలేదా అంటూ అడిగేసరికి.. కలెక్టర్ పంపమని చెప్పుకొచ్చారు. దీనిపై మాట్లాడారు చంద్రబాబు. ఎంత బిజీగా ఉన్నా ప్రజలకు దూరం కాకూడదు కదా.. వర్చువల్ గా కూడా జాయిన్ కావచ్చు. మంత్రులైన ఎంపీ లేనన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ప్రజలతో మమేకం కావాలి. దీని నుంచి తప్పించుకోకూడదు అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ఉద్దేశించి సీఎం చంద్రబాబు అన్నారు.మరోవైపు తాళ్లాయపాలెంలో సీఎం చంద్రబాబు తో పాటు అదే జిల్లాకు చెందిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఆయనను సైతం ఉద్దేశించి చురకలంటించారు చంద్రబాబు. ప్రారంభోత్సవ సమయంలో అక్కడ శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఫోటో సెషన్ జరిగింది. అప్పుడు చంద్రబాబు పెమ్మసానిని పిలిచారు. వచ్చి తన పక్క నిలబడాలని చెప్పారు. చంద్రశేఖరు ఇటు రా నువ్వు మంత్రివయ్యా, ఎంపీ వి కూడా.. ప్రోటోకాల్ వల్ల సెంటర్ స్టేట్ ప్రాబ్లం రాకుండా అంటూ వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా ఆరు నెలలు అయింది. రాష్టానికి ఇంకా డబ్బులు తీసుకురాలేదంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మొత్తానికైతే కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు చురకలంటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 25 పార్లమెంట్ స్థానాలకు గాను 21చోట్లకూటమి అభ్యర్థులే ఎంపీలుగా గెలిచారు.కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా మారింది.ఈ తరుణంలో ఎన్డీఏలో చేరిన తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు లభించాయి. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఏకంగా క్యాబినెట్ హోదా దక్కుతూ పౌర విమానయాన శాఖను ఇచ్చారు ప్రధాని మోదీ. తొలిసారిగా గుంటూరు నుంచి ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కు సహాయ మంత్రి హోదా దక్కింది. ఈ ఇద్దరు యువ ఎంపీలే. అందుకే చంద్రబాబు సైతం ఈ ఇద్దరు పేర్లు సిఫారసు చేశారు. అయితే తాజాగా ఈ ఇద్దరినీ ఉద్దేశిస్తూ చంద్రబాబు చురకలాంటించడం విశేషం. తెర వెనుక ఏం జరిగిందని టిడిపి శ్రేణులు ఆరా తీస్తున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

గుల్బర్గా,అక్షర టైమ్స్:-
గుల్బర్గా జిల్లాలో కమలాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, బోలెరో వాహనం ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భార్గవ కృష్ణ (55), భార్య సంగీత (45), కుమారుడు ఉత్తమ్ రాఘవ (28), డ్రైవర్ రాఘవేంద్ర గౌడ్ మృతి చెందారు. మృతులు హైదరాబాద్ యూసుఫ్ గూడ వాసులుగా గుర్తించారు. కారు నెంబర్ టీఎస్ 08 ఈబీ 2030 లో గానుగాపూర్ దత్తాత్రేయ క్షేత్రానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను కమలాపూర్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

## వెంకటనారాయణ హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

## 1 కత్తి, 1 బైక్, 2 సేల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు







రైల్వేకోడూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్
మండల పరిధిలోని రెడ్డివారిపల్లి చెరువుకట్ట సమీపంలో నవంబర్ 6వ తేదీన జరిగిన వెంకట నారాయణ హత్య కేసును పోలీసులు చెందించి ముద్ధాయిలను రైల్వేకోడూరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. వెంకటనారాయణ అస్గర్ అలీ వాళ్ళ అమ్మతో ఫోన్లో అసభ్యకరంగా మాట్లాడడంతోనే హత్య చేసినట్లు ఒప్పుకున్న ముద్దాయిలు అస్గర్ అలీ సునీల్ తేజలను ఒక కత్తి ఒక బైకు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న మీడియా సమావేశంలో సీఐ హేమ సుందర్ వివరాలు వెల్లడించాం.

# ఏపీలో బీర్ల కొరత

కడప, నవంబర్ 9, .అక్షర టైమ్స్
ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అందుబాటులోకి వచ్చి చాలా రోజులు అయ్యింది. అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అన్ని అందుబాటులో లేవనే టాక్ వినిపిస్తోంది. కొన్ని రోజులుగా మద్యం, బీర్లకు కొరత ఏర్పడింది. దీంతో లిక్కర్ ప్రియులు అసంతృప్తిగా ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని మద్యం దుకాణాల్లో కొన్ని బ్రాండ్ల మద్యం, బీర్లకు తీవ్ర కొరత ఏర్పడింది. మద్యం వ్యాపారులు ఆర్డర్లు పెడుతున్నా.. కొన్ని బ్రాండ్ల మద్యం, బీర్లు షాపులకు సరఫరా కావడం లేదు. ముఖ్యంగా మద్యం విషయంలో ఇంపీరియల్ బ్లూ (ఐబీ), మెక్ డొవెల్స్ బ్రాండ్లకు కొరత ఉంది. ఇక బీర్ల విషయానికొస్తే.. కింగ్‌ఫిషర్, బడ్‌వైజర్ బీర్ల కొరత తీవ్రంగా ఉందని వ్యాపారులు చెబుతున్నారు. 10 కేసులు ఆర్డర్ పెడితే.. కనీసం ఒక్క కేసు కూడా వచ్చే పరిస్థితి లేదని మద్యం వ్యాపారులు చెబుతున్నారు.ఏపీలో మద్యం షాపుల వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదని వ్యాపారులు అంటున్నారు. వైన్ షాపులను దక్కించుకోవడానికి మద్యం వ్యాపారులు లక్షల్లో వెచ్చించారు. కొన్ని చోట్ల ఎంతో కష్టపడి షాపులను ఏర్పాటు చేసుకున్నారు. కానీ.. ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగడం లేదు. దీంతో ఆఫర్లు ప్రకటిస్తూ.. మందుబాబులను ఆకర్షిస్తున్నారు. ఎలాగైన మద్యం అమ్మకాలు పెంచుకోవాలని చూస్తున్నారు. ఆఫర్లు ప్రకటించాక అమ్మకాలు కాస్త పెరిగినట్టు తెలుస్తోంది.అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారని తెలుస్తోంది. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని.. రెండు కంటే ఎక్కువసార్లు కేసులు నమోదైతే.. లైసెన్స్ రద్దు చేస్తామని ఏకంగా సీఎం వార్నింగ్ ఇచ్చారు. దీంతో పెట్టుబడి పోనూ లాభాలు రావాలంటే ఈ తిప్పలు తప్పడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఎలాగైనా సేల్స్ పెంచుకొని లాభాలు సాధించాలని ఆరాటపడుతున్నారు.

# ఆధార్ కేంద్రం అక్రమ వసూళ్ల కలకలం

రాజంపేట,నవంబర్ 9.అక్షర టైమ్స్:-
పట్టణంలోని శ్రీనివాస మెడికల్ స్టోర్ పైన ఉన్న ఆధార్ కేంద్రంలో అక్రమ వసూళ్లు చేస్తున్నారని వచ్చిన పిర్యాదులపై విచారణ చేపట్టిన అధికారులు ఫోర్జరీ సంతకాలతో నకిలీ బర్త్ సర్టిఫికెట్ల మంజూరు చేసినట్లు బయటపడడంతో విజయవాడ అధికారులు ఆధార్ ఐడిని బ్లాక్ చేసినారు. గత మూడు రోజుల నుంచి ఆధార్ కేంద్రం మూసివేశారని సమాచారం ఈ ఆధార్ కేంద్రంలో అక్రమాలు జరగకుండా ఉంటే ఆధార్ కేంద్రాన్ని మూత వేయాల్సిన అవసరమేంటని పలువురు వాపోతున్నారు. ఆ ఆధార్ కేంద్రంలో అధికారుల విచారణతో నకిలీ భాగోతం బట్టబయలైనది విద్యార్థుల ఆధార్ లో అక్షరం మార్పు చేసుకోవాలంటే ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని బాధితుల ఆవేదన అక్రమాల ఆధార్ కేంద్రంపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామంటున్నా విద్యార్థులు మోసపోయారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అక్రమల ఆధార్ కేంద్రం గుట్టురట్టు అధికారులు చేశారు. ఎది వాస్తవం ఆధార్ బాధితులు పిర్యాదు మేరకు ఓ ఛానల్ లో ఆధార్ నిర్వాహకుని బాగోతం బట్టబయలు చేస్తూ ఓ ఛానల్ లో ప్రసారమైన దళారులను నమ్మి మోసపోవద్దని మీడియా ప్రతినిధుల ఎదుట చెప్పడం ఆధార్ నిర్వాహకుని తప్పు కప్పిపుచ్చుకోవడమే అంటున్న ఆధార్ బాధితులు ఆధార్ కేంద్ర నిర్వాహకులు ప్రజలు, ఆధార్ బాధితులు దళరులను నమ్మి మోసపోవద్దని మీడియా ప్రతినిధుల ఎదుట ఆధార్ నిర్వాహకులు దళారులను నమ్మి మోసపోద్దాంటారేంటని ప్రశ్నిస్తున్న ఆధార్




బాధితులు ప్రజలు ఆధార్ నిర్వాహకుడినికి దళారులకు సత్సంబంధాలు ఉన్నట్టు నిర్వాహకుడు మీడియా సాక్షిగా ప్రత్యక్షంగా ఒప్పుకుంటున్నట్లేనానని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆధార్ బాధితులు ప్రజలు పట్టణంలోని ఓ ఆధార్ కేంద్రంలో నిర్వాహకుల నిర్వాహకాన్ని బాధితులు పిర్యాదు తో శుక్రవారం ఓ ఛానల్ లో ఆధార్ నిర్వాహకుల బాగోతం బట్టబయలు చేస్తూ ప్రసారమైన కథనలను బాధితులు ప్రజలు చూసి ఆధార్ కేంద్రం, కేంద్రా నిర్వాహకుని పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఇంకొక్కరు మోసపోరనుకుంటుండగా ప్రసరమైన రోజే ఆధార్ కేంద్రా నిర్వాహకులు ఆధార్ బాధితులు ప్రజలు దళరులను నమ్మి మోసపోవద్దని మీడియా ప్రతినిధుల ఎదుట చెప్పడం ఎమిటని ఆధార్ బాధితులు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దళరులకు ఆధార్ నిర్వాహకులకు సస్సంబంధాలు ఉన్నట్లు మీడియా ఎదుట ప్రత్యక్షంగా ఒప్పుకున్నట్లనానని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ నిర్వాహకులకు దళారులకు సత్సంబంధాలు లేకుంటే ఆధార్ సవరణలు, తదితర కార్యకలాపాలను ప్రజలకు చేయిస్తామని ఎలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని ఆధార్ బాధితులు, ప్రజలంటున్నారు ఈ ఆధార్ నిర్వాహకులు దళారుల వ్యవహారాల పై విచారించి చర్యలు తీసుకోవాలని ఆధార్ బాధితులు, పట్టణ, పరిసర ప్రాంతా ప్రజలు కోరుచున్నారు.

# కార్యకర్తల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

## -తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ సభ్యత్వాన్ని 5 లక్షల ప్రమాద భీమా

నందలూరు,నవంబర్ 9.అక్షర టైమ్స్:-
స్థానిక ప్రవీణ్ బ్రిక్స్ లో శనివారం టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మండలంలో సభ్యత్వాలు చేయించడంలో టిడిపి నాయకులు చాలా నెమ్మదిగా ఉన్నారని చంద్రబాబు లక్ష్యాన్ని మనం చేరాలంటే మరింత వేగంగా సభ్యత నమోదు చేయించాలన్నారు. రాష్ట్రంలోనే రాజంపేట నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు. టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మండల



ప్రధాన కార్యదర్శి గొబ్బిలి సుబ్బరాయుడు, మండల నాయకులు గంటా గోపి, గంగాధర్, జ్యోతి, శివ, మైనారిటీ నాయకులు చాంద్ బాషా, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి ఉత్సవాలకు రూ.110 కోట్లు

మహబూబ్ నగర్, నవంబర్ 9,అక్షర టైమ్స్
పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవాలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి సారించింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వరుడు.. కురుమూర్తి రాయుడిగా పూజలందుకుంటున్నారు. అయితే.. ఏడుకొండల మధ్యలో ఉన్న కాంచనగుహలో కొలువుదీరిన కురుమూర్తి ఆలయానికి చేరుకునేందుకు సరైన రోడ్డు లేకపోవటంతో.. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో.. కురుమూర్తి ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు..రూ. 110 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది.ఆలయానికి ఘాటు రోడ్డు నిర్మాణ ఆవశ్యకతపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీసుకెళ్లారు. తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరలలో కురుమూర్తి జాతర కూడా ఒకటి. ప్రస్తుతం కురుమూర్తి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ.. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు పడుతుండటం గమనించిన ప్రభుత్వం.. ఘాట్ రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను గుర్తించింది. ఈ మేరకు.. ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది.34 లక్షల రూపాయల వ్యయంతో శాశ్వత తాగునీటి సౌకర్యాలను కల్పించడంతో పాటు ప్రస్తుతం రూ.11 0 కోట్లతో ఘాటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటంపై.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుండడంతో భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దీపావళి సందర్భంగా.. అక్టోబర్ 31న కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మొదలుకాగా.. నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు రానున్నారు. సుమారు 4 లక్షల మంది భక్తులు ఈ బ్రహ్మోత్సవాలల్లో పాల్గొననున్నట్టు అంచనా వేశారు.

# 11 నుంచి భవానీ దీక్షలు

విజయవాడ, నవంబర్ 9,అక్షర టైమ్స్
ఏటా కార్తీక మాసంలో మొదలయ్యే భవానీ దీక్షలు నవంబర్ 11 నుంచి ప్రారంభం కానున్నాయి. 40 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ దీక్షలు చేపడతారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భవానీ దీక్షలు ధరిస్తారు. ఏటా లక్షలాది మంది భవానీ దీక్షదారులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తుంటారు. 2007 వరకు దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల కార్యక్రమాన్ని నిర్వహించే వారు. దసరా ఉత్సవాల చివరి రోజుల్లో దీక్షల విరమణ చేసేవారు. భవానీ దీక్షదారుల్ని దర్శనాలకు అనుమతించే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరగడంతో దసరా ఉత్సవాలో సంబంధం లేకుండా భవానీ దీక్షల్ని చేపడుతున్నారు.ఈ ఏడాది నవంబర్ 11 నుంచి భవానీ దీక్షలు ప్రారంభం కానున్నట్టు ఆలయ ఈవో కేఎస్ రామారావు తెలిపారు. 11వ తేదీ ఉదయం 11గంటలకు మండల దీక్ష స్వీకరణ ప్రారంభిస్తారు. 15వరకు దీక్షల స్వీకరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు.డిసెంబర్ 1వ తేదీన అర్ధమండల దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అర్ధ మండల దీక్షలు డిసెంబర్ 5న ముగుస్తాయి. డిసెంబర్ 14వ తేదీన సత్యనారాయణ పురంలోని శివరామకృష్ణ క్షేత్రం నుంచి అమ్మవారి కలశజ్యోతి ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం ఆరున్నర నుంచి నగరోత్సోవంలో అమ్మవారి ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి దీక్షల విరమణ ప్రారంభిస్తారు. 25వ తేదీ వరకు దీక్షల విరమణ కొనసాగుతుంది. దీక్షల ముగింపు నేపథ్యంలో అగ్ని ప్రతిష్టాపన, శత చండీయాగం, గిరి ప్రదక్షణ, భవానీ దీక్షల విరమణ చేపడతారు. డిసెంబర్ 25న ఉదయం పది గంటలకు మహాపూర్ణాహుతితో దీక్షలు ముగుస్తాయి.భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో పెద్ద ఎత్తున భక్తులు విజయవాడ తరలి రానున్న నేపథ్యంలో డిసెంబర్ 21 నుంచి 26 వరకు ఆలయంలో ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవల్ని రద్దు చేస్తారు. అమ్మవారికి జరిగే సేవల్ని ఏకాంత సేవలు నిర్వహిస్తారు.కార్తీక మాసం నేపథ్యంలో మల్లేశ్వర స్వామికి ప్రతి రోజూ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రలింగార్చన, ప్రతిరోజూ మధ్యాహ్యం మూడు నుంచి ఏడు గంటల వరకు నిర్వహిస్తారు. మల్లేశ్వర ఆలయంలో జరిగే పూజలకు రూ.500 రుసుము చెల్లించి ఈ సేవల్లో పాల్గొనవచ్చు. కార్తీక సోమవారం ఏకాదశి, పౌర్ణమి సవేలు, మాస శివరాత్రి రోజుల్లో ఏకాదశ రుద్రాభిషేకాలు, బిల్వార్చన పూజలు నిర్వహిస్తారు. ఈ పూజల్లో పాల్గొనడానికి రూ.2వేలు చెల్లించాలి.